## చంద్రబాబు విడుదలకోసం మసీదుల్లో ప్రార్ధనలు

శ్రీకాళహస్తి, అక్టోబర్ 10 ప్రభాతవార్త :



తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఆదేశాల మేరకు మంగళవారం నూర్ మజిద్ 'జోహర్ నమాజ్'లో మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా త్వరగా విడుదల కావాలని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని కేసుల నుంచి చంద్రబాబు జైలు నుంచి కడిగ ముత్యంలా తిరిగి రావాలని కోరుతూ జోహర్ నమాజ్‌లో దువా చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకిరాలీ, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు షఫి, పట్టణ మైనార్టీ ప్రధాన కార్యనిర్వాహక కార్యదర్శి అస్మత్, పార్లమెంటు మాజీ కౌన్సిలర్ బషీర్, కో ఆపరేటివ్ మాజీ బ్యాంకు డైరెక్టర్ ఖాదర్‌బాషా, నియోజకవర్గ మైనార్టీ ప్రధాన కార్యదర్శి సిఎస్.మస్తాన్, మైనార్టీ నాయకులు ముజీబ్‌మీర్జా, ఫక్రుద్దీన్, షఫి, ఆరీఫ్, హుస్సేన్, జాకీర్, రఫీ, ఆఫ్రిత్, సిద్దికే రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోపినాధ్ తదితర మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మహిళను మహారాణులు చేయటమే జగనన్న లక్ష్యం:పవిత్రారెడ్డి

శ్రీకాళహస్తిరూరల్,అక్టోబర్ 10 ప్రభాతవార్త :



నిరుపేదలకు ఆరోగ్యం కల్పించటంతో పాటు ప్రతి మహిళను మహారాణులు చేయటమే లక్ష్యంగా జగనన్న పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారని వైకాపా నియోజకవర్గ నాయకురాలు బియ్యపు పవిత్రమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని కలవగుంట సచివాలయం పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి పవిత్రారెడ్డి ముఖ్యఅతిధిగా వచ్చారు.ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ జనవరి నుంచి పెన్షన్‌ను రూ.,3వేలు చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాల్లో సచివాలయ సిబ్బంది, వైద్యఆరోగ్య సిబ్బంది మండల అధ్యక్షుడు వయ్యాల కృష్ణారెడ్డి, వైస్ ఎంపిపి భానుమూర్తి యాదవ్,చెంచయ్యనాయుడు,వెంకటరత్నం, ప్రాతప్‌రాజు రవి రాజు, జనార్ధన్‌రెడ్డి, ప్రసాద్,ఎఎన్ఎంలు డాక్టర్లు పాల్గొన్నారు.

## బాబు విడుదల కోసం వీరభద్రస్వామి ఆలయంలోపూజలు

తొట్టంబేడు, అక్టోబర్ 10 ప్రభాతవార్త :



బాబు కోసం మేము సైతం మండలంలోని చిన్నసింగమాల గ్రామంలో వెలసిన వీరభద్రస్వామి ఆలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలసుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని పొయ్య పంచాయతీ పొయ్యకొత్తూరు, కొమ్మనగుంట, కొత్తఇండ్లు గ్రామాల్లో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ బాబు అక్రమ అరెస్టును వివరిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం తీరును ఎండకడుతూ రోజురోజుకు వాయిదాలు వేసుకుంటూ చంద్రబాబునాయుడును నిర్బందించడం దారుణమని, సింగమాల వీరభద్రస్వామి ఆలయం వద్ద 108 కొబ్బరికాయలు కొట్ట పూజలతో మొక్కుకున్నారు. కార్యక్రమంలోపార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు, రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతినాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జి రావిళ్ళమునిరాజనాయుడు, మాజీ మండల అధ్యక్షుడు చింతపట్ల భాస్కర్‌నాయుడు,మాజీ ఎంపిటిసి విజయకుమార్ యూనిట్ ఇన్‌ఛార్జి శంకర్‌నాయుడు, నాయకులు బత్తెయ్య, వివేక్‌నాయుడు, గాలిసురేంద్ర నాయుడు, మదన్‌నాయుడు, గోవర్ధన్‌నాయుడు, గుర్రప్ప, కమలనాథ్, భార్గవ్‌చౌదరి, మురళీ, విజయకుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## చంద్రన్నకు వెన్నుదన్నుగా ముదిరాజ్ సంఘం

శ్రీకాళహస్తి, అక్టోబర్ 10 ప్రభాతవార్త :



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి అక్రమాలును బయటపెట్టి ఆతని అసమర్ధపాలన పాలనను ఎండగడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం పోరాటాలు చేస్తున్న చంద్రబాబు నాయుడుపై కక్షపూరితంగా జగన్‌రెడ్డి పెట్టిన అక్రమ కేసులును ఎదుర్కొవడానికి యావత్ ముదిరాజ్‌సమాజం చంద్రన్న దన్నుగా నిలబడుతారని ముదిరాజ్ నాయకులు తిరుపాల్ మరియు భాస్కర్‌లు పేర్కొన్నారు. ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలోచేపట్టిన నిరాహారదీక్షకు హజరైన తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేకుండా గడించిన చంద్రబాబునాయుడు ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తున్న జగన్‌రెడ్డికి తగిన గుణపాఠం చెప్పడానికి ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. దీక్షలో తిరుపాల్, సతీష్, బీమాల భాస్కర్, మునికృష్ణ, బాలసుబ్రమణ్య,ం సిద్దులయ్య, రాజ, పెంచలయ్య, ఆశ్వత్థామ, శివ, వెంకటముని, మునిప్రసాద్, అయ్యప్ప, చెంచయ్య, రాజేంద్రకుమార్, మునిరాజ, గిరిబాబు, బాలాజీ, కార్తీక్, శంకరయ్య, క్రిష్ణయ్య, కుమార్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతోంది : సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి, అక్టోబర్ 10 ప్రభాతవార్త :



తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు రాజమండ్రి సెంట్రల్‌జైలు నుంచి కడిన ముత్యంలా బయటకు రావాలని కోరుతూ శ్రీకాళహస్తీశ్వ రాలయంలో స్వామిఅమ్మవార్లకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం బిక్షాలగోపురం వద్ద చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆయన వెంటనే విడుదల కావాలని కోరుతూ 108 కొబ్బరికాయలు కొట్టారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, బిసి నాయకుడు పోలూరు శ్రీనివాసులురెడ్డి, తిరుపతి పార్లమెంటు రైతు ఉపాధ్యక్షుడు ప్రకాష్‌నాయుడు, తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంటా రమేష్, రాష్ట్ర కార్యదర్శి దశరధాచారి, మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మన్ మిన్నల్‌రవి, డిల్లీబాబు, కిషోర్, భాస్కర్‌గౌడ్, కిట్టు, ప్రవీణ్‌చౌదరి, వంకాయల సిద్దులయ్య, పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## భవిత పాఠశాలను సందర్శించిన న్యాయవాదులు

తొట్టంబేడు, అక్టోబర్ 10 ప్రభాతవార్త :



అంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో ఉన్న భవిత పాఠశాలను న్యాయవాదులు సందర్శించారు. మంగళవారం హైకోర్టు మరియు శ్రీకాళహస్తి సీనియర్ సివిల్‌జడ్జి ఆదేశాల మేరకు అంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని శ్రీరానంగర్ కాలనీలో ఉన్న భవిత కేంద్రాలను న్యాయవాదులు రాజేశ్వరరావు, గరికపాటి రమేష్‌బాబు, పాఠశాల అద్యాపకులు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మనిషి పుట్టుక ఎలాంటి వైకల్యం లేకుండా ఉంటే అతని జీవితం సంతోషంగా సాగుతుందని అయితే చిన్న వైకల్యం ఉన్న అది జీవితాంతం అతన్ని పీడిస్తుందనానరు.

## వచ్చే ఎన్నికల్లో బిజేపి విజయానికి కృషి చేస్తాం

తిరుపతి రవాణా, అక్టోబర్ 10 ప్రభాతవార్త :

వచ్చే ఎన్నికల్లో బీజేపి విజయానికి మహిళా మోర్చా తరపున కృషి చేస్తామని భారతీయ జనతా పార్టీ జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు సోము వేదవతి రాయల్ పేర్కొన్నారు. మంగళారం ఆమె నివాసం వద్ద బిజేపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపినాధ్‌రెడ్డి ఆమె బిజేపి తిరుపతి జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలుగా సోము వేదవతి రాయల్ నియమితులైన సందర్భంగా ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తిరుపతిలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి సీనియర్ నాయకులు సుబ్రమణ్యం యాదవ్, బిజేపి తూర్పు మండల ఉపాధ్యక్షుడు తొండమనాటి సుబ్రమణ్యం రెడ్డి, బిజేపి నాయకులు కేశవులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం సక్రమంగా అందజేయాలి

వడమాలపేట, అక్టోబరు 10 ప్రభాతవార్త:



రేషన్ బియ్యం కార్డు దారులకు సక్రమంగా అందజేయాలని తహసీల్దార్ సుబ్రహ్మణ్యం తెలిపారు. నిర్ణీత తేదీల్లో అర్హులైన కార్డు దారులకు బియ్యం అందజేయాల్సిన బాధ్యత డీలర్ల మీద ఉందని తెలిపారు. రేషన్ సరకుల మోతాదును పాటించాలని, రేషన్ బియ్యం మండలం నుంచి తమిళనాడుకు తరలిస్తున్నారని డీలర్లు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. డీలర్లు బియ్యం చేరవేసే తేదీలను ముందస్తుగా కార్డు దారులకు తెలియజేయాలని సూచించారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం

రేణిగుంట, అక్టోబరు 10 ప్రభాతవార్త:



రేణిగుంట మండలం విప్పమానుపట్టెడ పంచాయతీ వేమాపురం సంజీవరెడ్డి కాలనీలో రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను సర్పంచ్ లక్ష్మీపతిరెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి ప్రజలకు వివిధ రకాలవైద్య పరీక్షలు చేసి సర్వేను విజయవంతం చేశారు. ఈ నెల 27 తేదీ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొనాలని ప్రజలకు పిలుపునిచ్చారు.సచివాలయ, ఆరోగ్య సిబ్బంది, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

## శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో..

-చంద్రబాబు విడుదలకు పులివర్తి నాని ప్రత్యేక పూజలు

చంద్రగిరి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:



చంద్రగిరి గ్రామదేవత, సత్యప్రమాణా లకు నెలవైకొలువుదీరిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆశీస్సులతో చంద్రబాబు విడుదల కావాలని ప్రార్ధిస్తూ మంగళవారం టిడిపి ఎంఎల్ఏ అభ్యర్ధి పులివర్తి నాని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును అక్రమ కేసులతో అరెస్ట్ చేసి జైలుకు పంపడంపై టిడిపి ఆధ్వర్యంలో నిత్యం రిలే నిరాహార దీక్షలు చేపట్టిన నాయకులు మంగళవారం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో సంపూర్ణ ఆరోగ్యం

చంద్రగిరి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:



జగనన్న ఆరోగ్య సురక్షతో సంపూర్ణ ఆరోగ్యం కోసం వైద్య పరీక్షలు లభిస్తాయని జెఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.శాంతకుమారి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్ మంగళవారం చిన్నరామాపురంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమేష్‌బాబు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి.శివాజీ ప్రయాగ్, డాక్టర్ కె.హిమజ, పిఎంఓ సుజాత, డాక్టర్ సి.మంజుల వాని కిరణ్, రాగిణి, సెక్రటరీ గిరిబాబు, డాక్టర్ మునిమోహన్, ఎంఈఓ శ్రీవరం లలితకుమారి, ఎంపిహెచ్ఈఓ సి.ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి:కమిషనర్

తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త :



సచివాలయ సిబ్బంది కార్యాలయ పనివేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం నగర పాలక సంస్థ పరిధిలోని కెనడీ నగర్‌లోని 12, 13 వార్డు సచివాలయాలను కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. సచివాల సిబ్బంది కొంత మంది మాత్రమే ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించాలని అన్నారు. కమిషనర్ వెంట నగర పాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి ఉన్నారు.

## సంవత్సరాలు గడుస్తున్నా మార్చని విఓ లీడర్లు

వరదయ్యపాలెం, అక్టోబర్ 10 ప్రభాతవార్త :



ఆంబూరు గ్రామ పంచాయతీ నందు సంవత్సరాలు గడుస్తున్నా విఓ లీడర్లుని మార్చకుండా కొనసాగిస్తున్నారు. వెలుగు మండల సమైక్య రూల్స్‌ప్రకారం మూడు సంవత్సరాలుకి ఒకసారి జనరల్ బాడీ సమావేశం నిర్వహించి కొత్త గ్రామ సంఘం లీడర్స్‌ని ఎన్నుకోవాలి కానీ ఈ ముగ్గురు అద్దూరు రామాచెల్లమ్మ (ప్రెసిడెంట్), వంక వనమ్మ (కార్యదర్శి), వంక నవనీతమ్మ (కోశాధికారి)ని మాత్రమే ఉంచి ఉన్నారు. విఓ లీడర్స్ ఉండాలి అంటే గ్రూప్ నందు మొదటి లీడర్‌గా ఉండాలి. ఈ ముగ్గురు కూడా గ్రూప్ లీడర్స్ కాదు ఎందుకు ఈ ముగ్గురనే ఉంచి ఉన్నారో ఎవరికీ అర్థం కావడం లేదు. ఎస్‌హెస్‌జి బుక్స్ గ్రామ సంఘం బుక్స్ కూడా నిర్వహిస్తున్నారా లేదా అనేది తెలియడం లేదు ఇంక నుంచి అయినా అధికారులు దీని మీద చొరవ తీసుకుని చేయాలని గ్రూప్ సభ్యులు తెలియజేసారు.

## పక్కా ప్రణాళికలతో ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి

వరదయ్యపాలెం, అక్టోబర్ 10 ప్రభాతవార్త :



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి, సమావేశం నిర్వహించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపిడిఓ సుబ్రమణ్యం, ఈఓపిఆర్డి విజయభాస్కర్, ఏపిఓ భాస్కరయ్య, జేఈలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పక్కా ప్రణాళిక రూపొందించి ఈ కార్యక్రమంను సద్వినియోగం పంచాయితీ అధికారులకు, క్షేత్ర స్థాయి సహాయకులకు సూచించారు. సమాచారం అందించినప్పటికి కొందరు ప్రజా ప్రతినిధులు, సచివాలయం సిబ్బంది, గైర్హాజరు కావడం పై ఆవేదన చెందారు. గ్రామ సభ రిజిస్టర్ ద్వారా నమోదు అయిన పనులు మాత్రమే ఆమోదం పొందుటకు అవకాశం ఉందని అన్నారు. క్షేత్ర సహాయకులు, క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం మేజర్ పంచాయితీ ఈవో బసి రెడ్డి, పలువురు పంచాయితీ కార్యదర్శులు, ఎఫ్ఏలు, ఈఏలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానికేతరుల ఓటులను తొలగించండి

సత్యవేడు, అక్టోబర్ 10 ప్రభాతవార్త :



మండల పరిధిలో నివాసం వేరే చోటు ఉంటూ ఇక్కడ ఓటు హక్కు కలిగి ఉన్న వారి పేర్లును ఓటర్ల జాబితా నుండి తొలగించాలని సిపియం మండల కార్యదర్శి రమేష్ తహసిల్ధార్ ను కోరారు. ఓటర్ల జాబితాపై అఖిలపక్ష పార్టీ నాయకులతో షేక్ జరీనా సమీక్ష నిర్వహించారు. ఈనేపధ్యంలో స్థానికేతరుల ఓటులను జాబితా నుండి తొలగించాలని ప్రస్తావించారు. తాహసిల్ధార్ సానుకూలంగా స్పందిస్తూ మంత్రి నారాయణ స్వామి ఓటును తొలగించండి జరిగిందన్నారు. అధేవిధంగా మాజీ ఎమ్మెల్యేలు, ఇక్కడ నివాసం లేకుండా ఉన్న నాయకులకు ఎన్నికల నియమావళి ప్రకారం నోటీసులను అందజేసి వారి ఓటులను తొలగిస్తామని తెలిపారు.

## ఈనెల 13న జాబ్‌మేళా

సత్యవేడు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :

స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 13న రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తు న్నట్లు ఆసంస్థ జిల్లా అధికారి శ్యామ్ మోహన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ రంగాలకు చెందిన 15 బహుళజాతి కంపెనీలు ఇక్కడ ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్ధులకు ఉద్యోగ కల్పన చేయడం జరుగుందని తెలిపారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్- 9440374535, 9154449677కు సంప్రదించవలసిందిగా ఆయన కోరారు.

## డాలర్స్ దివాకర్‌చే క్రీడాకారులకు టి షర్ట్స్ బహుకరణ

తిరుపతి క్రీడ, అక్టోబర్ 10 ప్రభాతవార్త :

డాలర్స్ గ్రూప్ అధినేత దివాకర్ రెడ్డి జెన్ అకాడమి క్రికెట్ క్రీడాకారులకు వరల్డ్ కప్ 23 సందర్భంగా టి షర్ట్స్‌ని జెన్ అకాడమి అధ్యక్షులు రాజేష్, ఉపాధ్యక్షులు భానుప్రకాష్ రెడ్డిల చేతుల మీదుగా అందించారు. భారత్ క్రికెట్ జట్టు 3వ సారి ప్రపంచకప్ గెలవాలని దివాకర్ రెడ్డి అన్నారు. ప్రతి క్రీడాకారుడికి చక్కని వ్యాయామం అవసరం అప్పుడే ఆరోగ్యంగా ఉంటారు. చక్కగా క్రీడలు ఆడగలుగుతారని రాజేష్ అన్నారు. జెన్ అకాడమి పేద క్రీడాకారులకు దివాకర్ రెడ్డి చేస్తున్న సేవలు అద్భుతం అని భానుప్రకాష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చీనేపల్లి కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు ఆంజి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## చంద్రబాబునాయుడు కోసం ప్రత్యేక పూజలు

పుత్తూరు, అక్టోబరు 10 ప్రభాతవార్త :



అక్రమ కేసుల నుంచి చంద్రబాబు నాయుడు బయటపడి జైలు నుంచి బెయిల్‌పై విడుదలవ్వాలని కోరుకుంటూ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాలి జీవరత్నంనాయుడు, ఎన్.ఎన్.ధన పాల్ ఆధ్వర్యంలో మంగళవారం పుత్తూరు గ్రామ దేవత ఆరేటమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.101కొబ్బరికాయలుకొట్టారు.కార్యక్రమంలోపలువురునాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మసీదులో ప్రార్ధనలు:**

టిడిపి మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎన్జీవో కాలనీలోని ఈద్గా మసీదులో చంద్రబాబు బెయిల్‌పై విడుదలవ్వాలని కోరుకుంటూ ముస్లిమ్ నాయకులు అల్లాహ్‌ను ప్రార్థించారు. కార్యక్రమంలో నాయకులు ఖాజా పీర్, మహ్మద్ రఫీ, మస్తాన్, నబి, చాంద్ బాషా, మహమ్మద్ గౌస్, షకీల్, ముస్తాఫా, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## రోలర్ స్కి జాతీయ పోటీలలో పథకాలు సాధించిన శంకర్

తిరుపతి (క్రీడా), అక్టోబర్ 10 ప్రభాతవార్త



తిరుపతికి చెందిన క్రీడాకారుడు రోలర్ స్కి జాతీయ పోటీలలో పథకాలు సాధించారు. ఈ నెల 6 తేదీ నుండి 9 తేదీలలో జరిగిన గుజరాత్ రాష్ట్రం బరోడాలో జరిగిన రోలర్ స్కి పోటీలలో రెండు స్వర్ణ పథకాలను ఎం.ముని శంకర్ సాధించాడు. పథకాలు సాధించిన ముని శంకర్‌ను సెట్విన్ సిఈవో మురళీకృష్ణారెడ్డి, తిరుపతి జిల్లా చీప్ కోచ్ సయ్యదు, ఆంద్రప్రదేశ్ రోలర్స్ స్కి ఫౌండర్ సురేంద్ర రెడ్డి, స్కేటింగ్ కోచ్ విజీ ప్రేమ్ నాథ్‌లు అభినందించారు.

## ఎస్వీయూలో ఫార్మసీ కోర్సుల్లో ప్రత్యేక ఫీజు సీట్లకు అడ్మిషన్లు

తిరుపతి (క్రీడ), అక్టోబర్ 10 ప్రభాతవార్త :

ఎస్వీయులో ఇంజనీరింగ్‌లో ఎంటెక్ కోర్సు, ఎస్వీయూ ఫార్మసీ కళాశాలలో ఎం. ఫార్మసీ, బి. ఫార్మసీ కోర్సులలో ప్రత్యేక ఫీజు చెల్లింపు సీట్లలో, చేరదలచిన విద్యార్థులు ఈ నెల 30వ తేది లోపు అప్లై చేసుకోవచ్చని ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య ఓ. మహమ్మద్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 9వ తేదితో గడువు ముగిసినప్పటికీ, విద్యార్థుల అభ్యర్ధన మేరకు తేది పొడిగిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు వెబ్ సైట్‌ను చూడవచ్చని తెలిపారు. ఈ అడ్మిషన్ ప్రక్రియ ఎస్వీయూ డిఓఎ చేపడుతుందని తెలిపారు.

## నిండ్ర తహాశీల్దారుగా భగవతి

నిండ్ర,అక్టోబరు 10 ప్రభాతవార్త :



నిండ్ర తహాశీల్దారుగా యం.భగవతి మంగళవారం పదవీ భాధ్యతులు స్వీకరించినారు.గతంలో పని చేస్తావుండిన అమరేంద్రబాబు నగరి తహాశీల్దారుగా బదిలీపై వెళ్ళిపోవడంతో చిత్తూరు కలెక్టర్ కార్యాలయంలో పని చేస్తా వున్న భగవతిని నిండ్ర తహాశీల్దారుగా నియమించినారు.

## చంద్రబాబునాయుడు నిర్దోషిగా బయటకు రావాలని పూజలు

నిండ్ర,అక్టోబరు 10 ప్రభాతవార్త :



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై పెట్టిన అన్ని కేసులలో నిర్దోషిగా బయటకు రావాలని నిండ్ర మండల టిడిపి అధ్యక్షులు పేరం వెంకటేశ్వరరావు ఆద్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీమేల్‌మరవత్తూరు ఆదిపరాశక్తి దేవాలయంలో మంగళవారం పూజలు నిర్విహించినారు. ఈకార్యక్రమంలో రవినాయుడు, పరదేశి, మురళీనాయుడు, బాబుయాదవ్, సంపూర్ణమ్మ, ఆనందరాజు, కోటీశ్వరరావు, రాము తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ సారూ...నా జీవితంలో వెలుగు నింపండి

నగరి, అక్టోబరు 10 ప్రభాతవార్త:



నగరి మున్సిపాలిటీ పరిధిలోని మంత్రి రోజా ఇంటి సమీపంలో హై మాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు. కొండ చుట్టు మండపం చెక్‌పోస్టు కేంద్రంగా చింతలపట్టెడ, ఏకాంబరకుప్పం, గుండ్రాజు కుప్పం దళితవాడ, కుడి వైపు కృష్ణానగర్, కాకవేడు, మిట్ట ఇండ్లు, కాకవేడు దళితవాడ, మాంగాడు, దళితవాడ గ్రామాల ప్రజలు రాకపోకలు ఆ దారిలో సాగిస్తుంటారు. చెక్‌పోస్టు నుంచి నాలుగు దిక్కుల గ్రామాల ప్రజలు, ద్విచక్రవాహనదారులు నగరి-తిరుపతి హైవే రోడ్డును దాటి వెళ్లాల్సి ఉంది. ఆ సమయంలో ఎన్నోసార్లు టిప్పర్లు, లారీలు, కార్లు, బాట చారులు, ద్విచక్రవాహన దారులు ప్రమాదాలకు గురై మృతి చెందిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. రాత్రి పూట ఈ హై మ్యాక్స్ లైట్లు కాంతివంతమైన వెలుగులతో ప్రమాదాలు బారి నుంచి ప్రజల ప్రాణాలకు ఎంతో మేలు జరుగుతుంది.

## దేశమ్మ ఆలయంలో టీడీపీ నాయకులు ప్రత్యేక పూజలు

నగరి, అక్టోబరు 10 ప్రభాతవార్త:



నగరిలోని దేశమ్మ గుడి ఆలయంలో మంగళవారం టీడీపీ నాయకులు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించా రు. టీడీపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్షేమంగా బయటికి రావాలని టీడీపీ పార్టీ అధ్యక్షుడు రమేష్ బాబు ఆధ్వర్యంలో పూజలో పాల్గొని నాయకులు, కార్యకర్తలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేశమ్మ గుడి మాజీ ఛైర్మన్ కృష్ణారెడ్డి, గుణశేకర్‌నాయుడు, జ్యోతినాయుడు, పార్లమెంట్ సెక్రటరీ రకం బాలాజీ, ఎన్.శ్రీనివాసన్, అల్లిముత్తు, అశోక్, మదివన్న కర్ణ, ఢిల్లీ, అశోక్, మణిగండం తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 15 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

పుత్తూరురూరల్, అక్టోబరు 10 ప్రభాతవార్త:



పుత్తూరు పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 15 తేదీనుంచి 24 తేదీ వరకు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ చైర్మన్ కొడగంటి రమేష్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు మంత్రి రోజా సెల్వమణి ముఖ్య అతిథిగా హాజరవుతారని వివరించారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ఆలయంలోని మూల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

## శ్మశనానికి స్థలం కేటాయింపు

పుత్తూరురూరల్, అక్టోబరు 10 ప్రభాతవార్త:



పుత్తూరు మండలంలోని శిరుగురాజుపాళెం పంచాయతీ ప్రజల సౌకర్యార్థం దహన క్రియలకు శ్మశాన స్థలాన్ని మంగళవారం తహసీల్దార్ పరమేశ్వరస్వామి పరిశీలిం చారు. ఈ సందర్భంగా శ్మశనానికి స్థలం కేటాయిస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు. అధికారులు పర్యటించి అందరికి ఉపయోగకరమైన స్థలాన్ని గుర్తించి త్వరలో దహన క్రియలు ఏర్పాటుచేసుకోవడానికి వీలుగా షెడ్డు నిర్మాణం వస్తే చేపట్టనున్నట్లు తెలిపారు. సర్పంచ్ మురళి, వీఆర్‌వో ఫిరోజ్, సర్వేయర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థి

పుత్తూరురూరల్, అక్టోబరు 10 ప్రభాతవార్త:



నగరి మున్సిపాలిటీ ఏకాంబర కుప్పంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 14 సంవత్సరాల లోపు బాలుర త్రోబాల్ జిల్లా స్థాయి ఎంపికలో పుత్తూరు మండలంలోని పరమేశ్వర మంగళం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పి.తిమోత్తి ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్ల ప్రధానోపాధ్యాయుడు ఏ.చంద్రశేఖర్‌శెట్టి మంగళవారం తెలిపారు.

# అక్రమ కేసులకు భయపడం...ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటాం



**పుత్తూరు, అక్టోబరు 10 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి ముఖ్య మంత్రి జగన్మోహనరెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని, అక్రమ కేసులకు తాము భయపడమని, ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని తెలుగుదేశం పార్టీ నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాశ్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి వ్యవస్థలను అడ్డుపెట్టుకుని చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్ట కక్ష సాధిస్తున్నారని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసు కాకుండా ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫైబర్ గ్రిడ్ అంటూ ఒకటి తర్వాత మరొకటి కేసులు పెడుతున్నారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థను నెలకొల్పి యువతకు నైపుణ్యాభ్యిద్ధి శిక్షణ ఇస్తే...రాజకీయ కక్షతో దానిని నిర్వీర్యం చేసి యువతకు ఉపాధి లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసు రిమాండ్ రిపోర్ట్‌లో 16వ నెంబరు పేజీలో ఒక చోట రూ. 145.37 కోట్లని, మరో చోట రూ. 279 కోట్లని పేర్కొన్నారన్నారు. 21వ పేజీలో అసలు డబ్బు ఎవరి ఖాతాలోకి వెళ్లిందో తెలియడం లేదని సిఐడి పేర్కొందని తెలిపారు. ఎంత డబ్బో, ఎవరి ఖాతాలోకి వెళ్లిందో తెలియకుండా, తేల్చకుండా చంద్రబాబునాయుడు తప్పు చేశారని ఎలా అంటారో అర్థం కావడం లేదని, ప్రజలు దీనిని గ్రహించాలని విజ్ఞప్తి చేశారు. ఫైబర్ గ్రిడ్‌పై ప్రభుత్వం రూ. 280 కోట్లు ఖర్చుపెట్టగా రూ. 900 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. దీని ద్వారా ఒక ఇంటికి నెలకు కేవలం రూ. 149లకే ఇంటర్నెట్, ఫోన్, టివి ఛానళ్ల సౌకర్యాలు కల్పించామని తెలిపారు. ఫైబర్ గ్రిడ్‌కు అండర్ గ్రౌండ్ కేబుల్స్ వేయడం వల్ల రూ.5000 కోట్లు

**–గాలి భానుప్రకాశ్**

ఖర్చవుతుందని అంచనా వేయగా, కరెంట్ పోల్స్ వినియోగించుకోవడం ద్వారా కేవలం రూ. 330 కోట్లకు ఖర్చును తగ్గించి, తీరా టెండరును కేవలం రూ. 328 కోటలకే ఖరారు చేశారని వివరించారు. దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబుకు బెయిల్ ఇప్పించారని, వ్యవస్థలను చేతిలో పెట్టుకుని ఆడించడం ద్వారా ఎటువంటి అవినీతి చేయని చంద్రబాబుకు బెయిల్ రాకుండా చేస్తున్నారని తెలిపారు. అయితే జగన్‌రెడ్డి అరాచక పాలనకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తెరదించుతారని తెలిపారు.

## బొప్పరాజుపల్లిలో తీవ్ర ఉద్రిక్తత

**హంతకుడి ఇంటి వద్దకు రఫీ మృతదేహం–పోలీసులు గ్రామస్థుల మధ్య వాగ్వాదం**

**రామచంద్రాపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**



తీవ్ర ఉద్రిక్తల నడుమ మహ్మద్ రఫీ (42) మృతదేహం హంతకుడు సిద్ధిఖ్ ఇంటి వద్దకు చేర్చి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు మృతదేహాన్ని హంతకుడి ఇంటి వద్దకు తీసుకుని రానీయకుండా అడ్డుకోవడంతో గ్రామస్థులతో వాగ్వాదం నెలకొన్నది. గత గరువారం రాత్రి మృతుడు మహ్మద్ రఫీ కుమారులు సిద్ధిఖ్ ఇంటి వద్ద వీధిలో ఆడుకుంటుండగా సిద్ధిఖ్ తండ్రి యర్రసాహెబ్ సైకిల్ వెళుతున్న పిల్లలకు కర్ర అడ్డుపెట్టడంతో గొడవ ప్రారంభమయ్యింది. ఈ గొడవలో సిద్ధిఖ్ బలమైన కర్రతో మహ్మద్ రఫీ తలపై కొట్టడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. రఫీ బంధువులు హుటాహుటిన స్విమ్స్‌కు తరలించారు. స్విమ్స్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. రఫీ బంధువులు తిరుపతి రుయాలో శవ పరీక్షలు నిర్వహించుకుని మృతదహాన్ని నేరుగా సిద్ధిఖ్ ఇంటి వద్దకు తీసుకువచ్చారు. ఇంటిలోనికి శవాన్ని తీసుకురాకుండా సిఐ రాజశేఖర్, ఎస్ఐ గిరిబాబు తమ సిబ్బందితో అడ్డుకున్నారు. మృతుడి కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు మృతదేహాన్ని సిద్ధిఖ్ ఇంటిలోనే వుంచాలని మృతుడి బంధువులు, గ్రామస్థులు భీష్మించుకున్నారు. పోలీసుల చేసేదేమీ లేక శవాన్ని సిద్ధిఖ్ ఇంటి ఆవరణలో మృతదేహాన్ని వుంచారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని పోలీసులను కోరడంతో నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ రాజశేఖర్ గ్రామస్థులకు తెలిపారు.

## క్రిస్టియన్ మిషన్ సహకారంతో మినీ వాటర్‌ట్యాంకు ఏర్పాటు

**నారాయణవనం, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**



మండలంలోని భీమునిచెరువు సచివాలయం వద్ద చర్చ్ ఆఫ్ క్రీస్త్ సంఘం సహకారంతో కొత్తగా భోరు, మినీ వాటర్ ట్యాంకును మంగళవారం ఉదయం సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్లుబిఎస్ డైరెక్టర్ చెన్నై డాక్టర్ పాల్ రెంగనాథన్, చర్చ్ ఆఫ్ క్రీస్త్ నగరి సి వేలాయుగంలు భీముఇనచెరువులో సచివాలయం, పాఠశాలకు వచ్చే పేద పిల్లలకు మంచినీరు అందించాలన్న ఉద్దేశ్యంతో సుమారు 70వేల రూపాయాల వరకు ఖర్చు చేసి భోరు, మినీ వాటర్‌ట్యాంకును ఏర్పాటు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే కశిండిమిట్టలో కూడా ఇలాగే భోరు, మినీ వాటర్‌ట్యాంకును కూడా ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. పేదల కోసం క్రీస్త్ సంఘం ఆధ్వర్యంలో అందిస్తున్న సహకారంతో మరింత అభివృద్ధి పనులను చేయడానికి సహకరించాలని కోరారు. అఈ కార్యక్రమంలో జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్‌కుమార్, సర్పంచ్ వి.మురుగేశం, పంచాయతీ కార్యదర్శులు కిషోర్‌కుమార్‌రాజు, కిరణ్, సచివాలయం సిబ్బంది, ప్రజలు అందరు పాల్గొన్నారు.

## రావాణా అసోసియేషన్ నాయకులతో సమావేశం

**తిరుపతి రవాణా, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**



తిరుపతి ఏపిఎస్ఆర్‌టిసి జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో తిరుపతి జిల్లాలోని అన్ని అసోసియేషన్ నాయకులతో తిరుమల శ్రీ వారి నవరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సమావేశం నిర్వహించారు. అలాగే నవరాత్రి బ్రహ్మోత్సవాలలో గరుడ సేవ, గజ వాహన దినాలలో నడుపబోవు స్పెషల్ బస్సులపై వారితో చర్చించారు. అలాగే రాబోవుశ్రీ వారి బ్రహ్మోత్స వాలకు అన్ని అసోసియేషన్ నాయ కులుభక్తులరద్దీకిఅనుగుణంగామెరుగైన సేవలు అందించి, ప్రతి ఒక్కరు గరుడోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులు పెద్ద ఎత్తున తరలిరానున్న నేపథ్యంలో బక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని చెంగల్ రెడ్డి, తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి కోరారు. దీనికి అన్ని అసోసియేషన్ నాయకులు వారి సహకారం పూర్తిగా ఉంటుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ భాస్కర్, పర్సనల్ ఆఫీసర్ ఎం. పార్థసారథి, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పేరున ఆంజనేయ స్వామికి మొర

**ఏర్పేడు(శ్రీకాళహస్తిరూరల్)అక్టోబర్ 10 ప్రభాతవార్త :**



తెలుగుదేశం అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మంగళవారం ఏర్పేడు మండలంలోని ఆంజనేయస్వామి కి పూజలు జరిపి మొరబెట్టుకున్నారు.వైసిపి ప్రభుత్వం కక్ష సాధింపుగా ఎన్నికల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొలేక తెలుగుదేశం నాయకులను జైళ్లలో పెట్టి పబ్బం గడుపుకొనుటకు ప్రయత్ని స్తున్నారని ధ్వజమెత్తారు.ఈ నేపధ్యంలో ఆంజనేయస్వామి ఆలయంలో పూజలుజరిపారు. వైకాపా నాయకులకు మంచిబుద్ది ప్రసాదించమని వేడుకున్నామన్నారు.ఈకార్యక్రమాల్లో క్లస్టర్ ఇన్‌చార్జి రెడ్డివారి గురువారెడ్డి, పార్టీ అధ్యక్షుడు నైనారు పున్నారావు మండల పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సీనియర్ నాయకుడు ఎం.సూర్యనారాయణ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి రాచేటి సుబ్రమణ్యం, పార్టీ నాయకులు కటారి నరసింహులు,మస్తాన్‌నాయుడు, నిరంజన్,బొమ్మినేటి రమణయ్య, సదాశంకర్ గోల్డ్ మన్ నాయుడు, బాలాజి నారాయణ శెట్టి తదితరులు పాల్గొన్నారు.కాగా మండలంలోని మరో నాయకుడు పేరం నాగరాజునాయుడు సారధ్యంలో మూలకంద్రిగ ఓసూరమ్మ ఆలయంలో 111 కొబ్బరి కాయలు కొట్టి చంద్రబాబు నాయుడు నిజాయితిని న్యాయస్థానం గుర్తించాలని మొక్కుకున్నారు.ఈ కార్యక్రమాల్లో వేణు నాయుడు, రవి నాయుడు, దొరస్వామి, సుబ్రమణ్యం, రమేష్, శ్రీధర్, బుల్లెబ్బ, దాము,బత్తినాయుడు,రూపేష్,అరుణమ్మ,రత్నమ్మ,హంస,మునిరామిరెడ్డి,గజేంద్రతదితరులుపాల్గొన్నారు.

## ఏడాది లోపు నవీ ముంబైలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం

**టిటిడి, సింఘానియా గ్రూప్ మధ్య అవగాహన ఒప్పందం**

**తిరుమల, అక్టోబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి**



నవీ ముంబైలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి మంగళవారం తిరుమలలోని సింఘానియా గ్రూప్‌తో టిటిడి ఎంఒయూ కుదుర్చుకుంది. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో టిటిడీ ఈవో ఏవి ధర్మారెడ్డి, రేమండ్ గ్రూప్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ హరి సింఘానియా సమక్షంలో ఈ మేరకు ఒప్పందం జరిగింది. అనంతరం ఈవో మీడియాతో మాట్లాడుతూ ముంబాయి ఉల్వే ప్రాంతంలో మహారాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 10 ఎకరాల భూమిలో రూ. 70 కోట్లతో శ్రీ వారి ఆలయాన్ని నిర్మించేందుకు దాత ముందుకు వచ్చారని తెలిపారు. ఈ ఆలయ నిర్మాణాన్ని త్వరలో ప్రారంభించి ఏడాది కాలంలో పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఈ నాగేశ్వర రావు, శ్రీ వారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, డిప్యూటీ ఈవో (డోనర్ సెల్) సెల్వం తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ వారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

టిటిడిలోని అన్ని విభాగాలు సమన్వయంతో భక్తులకు సేవలు

టిటిడి ఈవో ఏవి ధర్మారెడ్డి ప్రభుత్వపరంగా పూర్తి సహకారం

జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పి పరమేశ్వర రెడ్డి

**తిరుమల, అక్టోబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి**

తిరుమల శ్రీ వారి నవరాత్రి బ్రహ్మోత్స వాలు అక్టోబర్ 15 నుంచి 23వ తేది వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు టిటిడి ఈవో ఏవి ధర్మారెడ్డి తెలిపారు. మంగళవారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పి పరమేశ్వర రెడ్డి తో కలిసి ఈవో బ్రహ్మోత్స వాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ అక్టోబరు 14వ తేది అంకురా ర్పణంతో ప్రారంభం కానున్న ఈ ఉత్స వాలకు టిటిడిలోని అన్ని విభాగాలు సమన్వయంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన చెప్పారు. అక్టోబరు 19న గరుడసేవ, 20న పుష్పక విమానం, 22న స్వర్ణరథం, అక్టోబర్ 23న చక్రస్నానం నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్స వాలలో వయోవృద్ధులు, దివ్యాంగులు, సంవత్సరం లోపు చిన్న పిల్లల తల్లిదండ్రుల ప్రత్యేక ప్రవేశ దర్శనాలను రద్దు చేసినట్లు ఈవో చెప్పారు. అక్టోబర్ 19న గరుడసేవ సందర్భంగా ద్విచక్ర వాహనాలను అనుమతించరన్నారు. గరుడసేవనాడు గరుడ వాహనాన్ని వీక్షించేందుకు ముందు రోజు రాత్రి నుండే అసంఖ్యాకంగా భక్తులు గ్యాలరీలలో వేచి ఉంటారన్నారు. కావున భక్తుల సౌకర్యార్థం గరుడ వాహనాన్ని ముందుగా ప్రారంభించేందుకు సాధ్యాలను అర్చకులతో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పిలు మాట్లాడుతూ నవరాత్రి బ్రహ్మోత్స వాలను భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించడానికి టిటిడితో సమన్వయం చేసుకుని అన్ని ప్రభుత్వ విభాగాలు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అంతకుముందు ఈవో విభాగాల వారగా ఏర్పాట్లపై సమగ్ర సమక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జేఈవోలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, సిఈ నాగేశ్వర రావు, టిటిడి, జిల్లా యంత్రాంగం, పోలీసులు, ఆర్టీసి అదికారులు పాల్గొన్నారు.

## ఏకాదశి సందర్భంగా నగర సంకీర్తనలు భజనలు జరగాలి

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**



ఏకాదశి సందర్భంగా అనిన మండలాల్లో నగర సంకీర్తనలు, భజనలు జరగాలని సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని సాయిబాబా గుడి, శ్రీరాంనగర్ కాలనీలో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో పట్టణ, రూరల్, తొట్టంబేడు, ఏర్పేడు మండలం, కెవిబిపురం మండలాల నుంచి మొత్తం 40మంది మండల కన్వీనర్లు, కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈసమావేశంలో రాష్ట్ర ధర్మప్రచారక్ ముద్దుసాయిరాం మాట్లాడుతూ రాష్ట్రంలోని 7దేవాలయాల్లో పౌర్ణమి హారతులు జరుగుతున్నాయని ఏకాదశుల సందర్భంగా అన్ని మండలాల్లోనే నగర సంకీర్తనలు, భజనలు జరగాలని నిర్ణయం చేశారు. టిటిడి(శ్రీవాణి ట్రస్టు) ఆర్థిక నిధులతో ఎస్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలోఎస్సీ, ఎస్టీ మత్యకార గ్రామాల్లో నిర్మాణం చేస్తున్న దేవాలయాల పనులను సమీక్ష చేయడం జరుగుతుందన్నారు. తిరుపతి జిల్లాలో 852 దేవాలయాలు నిర్మించడం జరిగిందని ఇందుకు కేంద్రంగా బాలవికాస్ కేంద్రాలు నిర్వహణ గురించి చర్చించారు. కార్యక్రమంలో దొరకుమార్, నాగరాజు, కాటయ్య, డివివిశ్రీనివాసుల, సుధాకర్, బాలప్రసాద్, యుగంధర్‌లు ఎన్నుకున్నారు.

## శ్రీ బాలాజీ మెడికల్ కాలేజ్, హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూల్ ప్రారంభం

**తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**




శ్రీ బాలాజీ మెడికల్ కాలేజ్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్నిట్యూట్ న్యూ ఎయిర్ పోర్టు రోడ్డు రేణిగుంట నందు ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులకు వైట్ కోట్ సెర్మనీ కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష విచ్చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్. శిరీష మాట్లాడుతూ కొత్తగా కళాశాలలో చేరిన ఎంబిబిఎస్ విద్యార్థులు సొసైటీకి తమ విలువైన సేవలను అందజేసి, డాక్టర్స్ కమ్యూనిటీ పేరు నిలబెట్టాలని, అలాగే అక్కడకు విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులను, కళాశాల సిబ్బంది వాళ్లు చేసిన కృషికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిఈఓ డాక్టర్ తిరుపతి పాణిగ్రాహి మాట్లాడుతూ మెడికోస్ అందరికీ తమ యొక్క గోల్‌ని అందుకోవడానికి, తన యొక్క జీవితాన్ని ఒక ఉదాహరణగా తీసుకోవాలని, దీనిని సాధించడానికి ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ విజయం సాధించాలని విద్యార్థులను ఆశీర్వదించారు. అరంతకం డైరెక్టర్, హెచ్ఆర్ డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ నగర మేయర్ శిరీష ఒక స్త్రీమూర్తిగా, ఒక గృహిణిగా, ఒక వైద్యురాలిగా, ఒక మేయర్‌గా అత్యున్నత సేవలు అందిస్తున్నారని ఆమెను అందరూ ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు అందరూ ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ట్రస్టి సతీష్, కళాశాల డీన్ డాక్టర్ ఏ. సుధాకర్ రెడ్డి, జెఇఒ డా. నవీన్ కుమార్ రెడ్డి, మైక్రోబయాలజీ ప్రొఫెసర్ డా. ప్రేమనాథం, కళాశాల అధ్యాపకులు పాల్గొని ఎంబిబిఎస్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు కేసీ తేజేష్:మంత్రి రోజా

**నగరి, అక్టోబరు 10 ప్రభాతవార్త:**



స్థానికంగా క్రీడాకారులను ప్రోత్సహిం చడానికి మంత్రి రోజా తరచూ నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాలు, పోటీలు నిర్వహిస్తూ అందిస్తున్న సహకారం వారు క్రీడల్లో ఉన్నతిని సాధించడానికి ఉపయోగపడుతోంది. ఇటీవల నంద్యాల జిల్లా మహానందిలో నిర్వహించిన సబ్‌జూనియర్ బాల్ బ్యాడ్మింటన్‌పోటీల్లో జిల్లా జట్టు ప్రతిభ చూపగా అందులో నగరి పట్టణానికి చెందిన వశిష్ట విద్యాలయ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కె.సి.తేజేష్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. తన నివాస కార్యాలయం వద్ద జిల్లా టీం క్రీడాకారులను, జాతీయ పోటీలకు ఎంపికైన కె.సి.తేజేష్‌ను మంత్రి రోజా అభినందించారు. ఈ సందర్భంగా కోచ్ గోపి మాట్లాడుతూ జిల్లా నుంచి అంతర రాష్ట్ర పోటీలకు వెళ్లిన టీం బాగా రాణించిందని మంత్రికి తెలియపరచారు. కార్యక్రమంలో పీఈటీ పాండియన్, జిల్లా బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఇగ్జాట్ అహ్మద్, భానుప్రకాష్, లక్ష్మీనరసింహారెడ్డి, రక్షణ్ పాల్గొన్నారు.

## బడి ఈడు బాల బాలికల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

**–జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి**



**తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త :** క్షేత్రస్థాయిలో 5 నుండి 18 సంవత్సరం లోపు బడి ఈడు బాల బాలికల వివరాలు ఆధార్ నమోదుతో ఖచ్చితత్వంతో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో సర్వే నివేదిక పై, బడి బయట పిల్లలను బడిలో చేర్పించేందుకు, విద్యార్థుల సమాచారం 100 శాతం ఆధార్ అనుసంధానంతో ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి జిల్లా విద్యా శాఖ అధికారి, ఇంటర్మీడియేట్ అధికారులు, మండల విద్యా శాఖ అధికారులు, జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి వారితో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచే దిశగా సంబంధిత అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఇంకనూ బడిలో చేరని, నమోదు కాని, సర్వే రిపోర్టుకు చైల్డ్ ఇన్ఫో ఆన్లైన్ వివరాలకు వ్యత్యాసం లేకుండా నిజంగా బడి బయట వున్న విద్యార్థులను బడిలో చేర్పించేలా, డూప్లికేట్ ఎంట్రీలు లేకుండా ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి శేఖర్, ఇంటర్మీడియట్ అధికారి, డిఎల్‌డిఓ సుశీలా దేవి, వాణి, ఆదిశేషా రెడ్డి, సర్వ శిక్ష అభియాన్ అధికారులు, ఉప విద్యా శాఖ అధికారులు, మండల విద్యా శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు అరెస్ట్ అప్రజాస్వామికం

**–చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని**

**తిరుపతిరూరల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ అప్రస్వామికమని, ఆయన అక్రమ అరెస్ట్‌ను రాష్ట్ర ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. మంగళవారం స్థానిక రఘునాథ్ రిసార్ట్స్‌లోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పులివర్తి నాని మాట్లాడుతూ రాష్ట్రంలో అప్రజాస్వామికం నడుస్తుందని, వైకాపా అరాచక పాలనకు రాష్ట్ర ప్రజలు త్వరలో ఛరమగీతం పాడతారని ధీమా వ్యక్తం చేసారు. వైకాపా ప్రభుత్వం టిడిపిని అన్ని విధాలుగా వేధిస్తుందని, పార్టీ అధినేతను అక్రమ అరెస్ట్ చేసి రాజకీయ ఆనందం పొందుతుందన్నారు. స్కిల్ డెవల్మెంట్ కేసులో చంద్రబాబు పేరు లేకున్న అన్యాయంగా అరెస్ట్ చేసారని వాపోయారు. స్కిల్ స్కామ్‌లో రూ.145 కోట్లు రూ.270 కోట్లు, రూ.26 కోట్లు అంటూ రోజుకు ఓ మాట మారుస్తున్న వైకాపా నాయకుల మాటలు నీటి మూటలుగా ప్రజలు కొట్టిపారేస్తున్నారన్నారు. రాజకీయ కక్ష సాధింపుతోనే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్ట్ చేసారని పేర్కొన్నారు. వైకాపా ప్రజలు తిరగబడేరోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఎ.ఈశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ఏమి జరుగుతుందో రాష్ట్ర ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, అరాచకపాలనకు రాష్ట్ర ప్రజలు ఛరమగీతం పాడటానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు. వైకాపా ప్రభుత్వ అరాచకాలకు, దౌర్జన్యాలకు, హింస కాండకు స్వస్తి పలకడానికి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సంసిద్దంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యర్రమంలో టిడిపి శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మిగిలింది ఆరురోజులే.. పంపిణీ 20 శాతమే

**కోట, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**



రేషన్ సరుకుల పంపిణీ లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో బియ్యం కార్డుదారులు అవస్థలు పడుతున్నారు. జిల్లాలో ఈ నెల 5వ తేదీ నుంచి సర్వర్ పనిచేయడం లేదు. ఫలితంగా సరుకుల కోసం లబ్ధిదారులు వాహనాల వద్ద పడిగాపులు పడాల్సి వస్తుంది. సర్వర్ తరచూ మొరాయిస్తుండటంతో బియ్యం తీసుకునేందుకు ఒకసారి, పంచదార కోసం మరోసారి వేలిముద్రలు వేయాల్సిన పరిస్థితి. ఒకసారి వేలిముద్ర వేసేందుకు ఎక్కువ సమయం పడుతుండటంతో సర్వర్ పనిచేయక పంపిణీ ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఎండియు వాహనదారులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నెల 10వ తేదీ వచ్చినప్పటికీ సర్వర్ మొరాయింపు కారణంగా కోట మండలంలో 20 శాతం మందికే సరుకులు పంపిణీ చేశారు. సాధారణంగా ప్రతి నెలా 17వ తేదీ వరకు పంపిణీ చేయాల్సి ఉంటుంది. అందుకు మరో ఆరురోజులు మాత్రమే గడువు ఉండటంతో పలువురు ఆందోళన చెందుతున్నారు. అధికారులకు ఎండియు ఆపరేటర్లు సర్వర్‌ను సక్రమంగా పనిచేసేలా చూడాలని వినతిపత్రాలు సైతం అందజేశారు. కాగా, మంగళవారం సాయంత్రం అధికారులు ఎండియు ఆపరేటర్లకు ఆఫ్‌లైన్ ద్వారా సరుకులు ఇవ్వమని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది.

## చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారు

**– నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం**

**నాయుడుపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**



ఏ తప్పు చేయని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టారని సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. నాయుడుపేట పట్టణంలో చంద్రబాబు విడుదల కావాలని ఆకాంక్షిస్తూ సర్వమత ప్రార్ధనల్లో టిడిపి శ్రేణులతో కలిసి ఆయన పాల్గొన్నారు. చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలంటూ మొదట పట్టణంలోని గ్రామదేవత పోలేరమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి 108 కొబ్బరి కాయలు కొట్టారు. అనంతరం చంద్రబాబు కాలనీలోని చర్చిలో, అమీర్‌షావలి దర్గాలో జరిగిన ప్రార్ధనల్లో టిడిపి నేతలు పాల్గొన్నారు. సీఎం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 40 వేల కోట్ల అవినీతి చేసిన వ్యక్తి రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నాడని తెలిపారు. ఏ తప్పు చేయని చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టడం సబబు కాదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఏకాగ్రతతో చదివి లక్ష్యాలు సాధించాలి

**–కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ ఛైర్మన్ బిసి నాగరాజ్**

**కుప్పం, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**




విద్యార్థులు ఏకా గ్రతతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ ఛైర్మన్ బిసి నాగరాజ్ సూచించారు. మంగళవారం కళాశాలలో నూతన విద్యార్థులకు స్వాగత పరిచయం, ఓరియంటేషన్ తరగతులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నేడు ఇంజనీరింగ్‌తో అపార అవకాశాలు ఉన్నాయన్నారు. వైస్ ఛైర్మన్ డా॥ సునీల్ రాజ్ మాట్లాడుతూ కళాశాలలో ఆధునిక గ్రంథాలయం, ల్యాబ్‌లతో పాటు అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యాబోధన ఉంటుందన్నారు. సిఇఒ సాగర్ రాజ్ మాట్లాడుతూ విద్యార్థులు సమయం వృధా చేయకుండా ప్రణాళికాబద్ధంగా చదవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా॥ సుధాకర్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా॥ భాస్కరన్, ఆర్అండ్‌డి డైరెక్టర్ డా॥ కోదండరామయ్య, హెచ్ఒడి మాధవన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో కల్వకుంట శోభారావు

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 10 ప్రభాతవార్త :**



దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరుని మంగళవారం తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర్ సతీమణి కల్వకుంట శోభారావు దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో అధికారులు,దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలకగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి సతీమని బియ్యపు వాణి,తనయ బియ్యపు పవిత్రారెడ్డి, తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డిలు ఘన స్వాగతం చెప్పారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్న వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులచే ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు.ఆమెతో పాటు చంద్రగిరి ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఉన్నారు. ఏర్పాట్లను ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ధర్మకర్తల మండలి సభ్యుడు మున్నారాయల్ పర్యవేక్షించారు.డిప్యూటి ఇఒ వెంకటసుబ్బయ్య,ఎఇఒలు సతీష్‌మాలిక్,ధనపాల్, ఆలయ సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్,టెంపుల్ ఇన్సె పెక్టర్ సుదర్శనం నాయుడులు పర్యవేక్షించారు.

## ఉన్నత విద్యలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలి:

**ఏర్పేడు (శ్రీకాళహస్తిరూరల్),అక్టోబర్ 10 ప్రభాతవార్త :**



ఉన్నత విద్యలో నైపుణ్యాలను పెంపొందించుకొని ముందుకు సాగాలని వర్క్‌షాప్ కో ఆర్డినేటర్ డాక్టర్ రాహుల్ఏ.సిరోహి అన్నారు. మంగళవారం తిరుపతి ఐఐటిలో రెండు రోజుల పాటు నిర్వహించిన శిబిరంలో వివరించారు.సెంటర్ ఫార్ రీసెర్చ్ ఇన్ స్కిమ్స్ అండ్ పాలసీస్‌తో కలసి డిపార్టుమెంట్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సైషల్ సైన్సెస్ 'పబ్లిక్ పాలసీ ఇన్ ప్రాక్టీస్' అనే అంశంపై రెండురోజుల శిక్షణ నిర్వహించారు.ఈ సందర్భంగా నిపుణులు సంధ్య, సుబ్బారావులు మాట్లాడుతూ ఆరోగ్యం, పేదరికం,సంక్షోభ నిర్వహణ,ప్రాజెక్టు మేనేజ్‌మెంట్‌లో సాంకేతిక వినియోగం, పాఠశాల విద్యలో నైపుణ్యాలను పెంపొందించటం వంటి ప్రాథమిక విధాన సమస్యలపై అభ్యాసకుల ధృక్కోణంతో నిర్వహించిన వర్క్ షాప్ ఎంపిపి విద్యార్థులను మెరుగుపరుస్తుందన్నారు. విద్యార్థులు భారత దేశం 2047 విజన్ కూడా ప్రదర్శించారు. ఈ వర్క్‌షాప్ కోసం రెండు సంస్థల సహకారం పాల్గొనేవారికి ధృవీకరణ పత్రాలను అందించారు. వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులు మాట్లాడుతూ ఎన్నో అంశాలను తెలుసుకున్నామన్నారు.ఈ వర్క్ షాప్‌ముగింపు కార్యక్రమాల్లో నిపుణులు ఆర్.సుబ్రమణ్యం, ఆర్.ఎస్.జులనియా,సంధ్య,సుబ్బారావులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్షతోనే అక్రమ కేసులు

చంద్రబాబు నాయుడు ఏ తప్పు చేయలేదు

దేవుని దయతో నిర్దోషిగా బయటపడుతారు

అక్రమ కేసుల నుండి చంద్రబాబును కాపాడాలని పూజలు చేసిన టిడిపి నేతలు

**తిరుపతి, అక్టోబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి**



రాజకీయ కక్షతోనే టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పై కేసులు నమోదు చేయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని తిరుపతి తెలుగు దేశం పార్టీ నాయకులు వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకు చంద్రబాబు నాయుడు చేసిన తప్పును వైకాపా సర్కార్ నిరూపించలేకపోయిందని ఆయన నిర్దోషిగా బయటపడుతారని తెలుగు తమ్ముళ్ల ఆశా భావం వ్యక్తం చేశారు. చంద్రబాబు అక్రమ కేసుల నుండి బయటపడాలని కోరుతూ మంగళవారం టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్, తిరుపతి టిడిపి నియోజకవర్గం ఇన్చార్జి సుగుణమ్మ నేతృత్వంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆలయాలు, మసీదులు, చర్చిల్లో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. జైల్లో ఉన్న చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని, ఆయనపై పడిన నిందారోపణలు తొలగిపోవాలని దేవుళ్లను ప్రార్థించారు. అనంతరం నరసింహ యాదవ్, సుగుణమ్మలు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం జగన్ మోహన్ రెడ్డి అనుసరిస్తున్న విదానాలు ఆంధ్రప్రదేశ్‌ను అపహాస్యం పాలు చేశాయన్నారు. ఏపీని కుట్రలు, కుతంత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ఏదేమైనా ఏ తప్పు చేయని చంద్రబాబుకుప్రజా ఆశీర్వాదం ఉందని దేవుని దయతో ఆయన నిర్దోషిగా బయలపడతారని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్యనాయకులు పాల్గొన్నారు.